

విభారి
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఎడిటర్ : ఆవుల విజయభాస్కర్ రెడ్డి ప్రచురణ:-నంద్యాల, కర్నూల్. విజయవాడ, హైదరాబాద్, సంపుటి-08 సంచిక-133 పేజీలు- 8 వేల -3

శనివారం 14-11-2026

సీఐఐ సదస్సు విజయవంతం..

సిబ్బందికి సీఎం అభినందనలు

- తుపానులు మరియు ఎన్నికల వేళ సిబ్బంది అంకితభావాన్ని కొనియాడిన వైనం
- సదస్సు నిర్వహణలో ఉద్యోగులు కొత్త బెంచ్‌మార్క్ సృష్టించారని వ్యాఖ్య
- విశాఖను పరిశుభ్రంగా ఉంచిన పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక అభినందనలు
- ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఐఎన్ఎస్ డేగా వద్ద ఘన వీడ్కోలు



విశాఖపట్నంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 31వ సీఐఐ (జ××) భాగస్వామ్య సదస్సు విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బందిని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సదస్సును దిగ్విజయం చేసిన వివిధ శాఖల సిబ్బందికి విశాఖలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో సీఎం స్వయంగా పాల్గొని ప్రశంసలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. అధికారులు, ఉద్యోగులు అద్భుతమైన టీమ్ స్పిరిట్‌తో పనిచేసి సదస్సును విజయవంతం చేశారని కొనియాడారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఇటీవల అర్నబ్, మురసు తుపానులు వచ్చిన క్లిష్ట సమయాల్లోనూ ఉద్యోగులు రాత్రింబవళ్లు శ్రమించారని గుర్తుచేశారు. ఆ వెంటనే సీఐఐ భాగస్వామ్య సదస్సును కూడా ఇంత సమర్థవంతంగా, భారీ స్థాయి

మిగతా 2లో

ఆపరేషన్ సిందూర్‌తో ప్రైవేటు భద్రతా

సిబ్బంది ప్రాధాన్యం!

● దేశంలో కోటి మందికి పైగా ఈ రంగంలో పనిచేస్తున్నారన్న ద్వివేది ● వారి అనుభవానికి గుర్తింపు, నైపుణ్యాలకు ధ్రువీకరణ కల్పించాలని సూచన ● పోలీసు, అగ్నిమాపక విభాగాలతో సమన్వయం పెంచాలని వ్యాఖ్య ● వివిధ సంస్థలు సమన్వయంతో పనిచేయడం వల్లే రక్షణ సాధ్యమైందని వెల్లడి ● భౌతిక ప్రపంచంతో పాటు డిజిటల్ రంగం, ప్రజల ఆలోచనా విధానాల్లోనూ సంఘర్షణలు జరుగుతున్నాయని ద్వివేది



దేశ రక్షణలో ప్రైవేటు భద్రతా సిబ్బంది కీలక పాత్ర పోషించాల్సిన అవసరాన్ని ఆపరేషన్ సిందూర్ నిరూపించిందని మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. వీరిలో ఎక్కువ మంది మాజీ సైనికులేనని, భవిష్యత్తులో జరిగే యుద్ధాల్లో సైన్యం, పోలీసు బలగాలతో పాటు వీరి పాత్ర కూడా అంతే ముఖ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలో శుక్రవారం సెంట్రల్ అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ సెక్యూరిటీ ఇండస్ట్రీ (క్యాప్సీ) నిర్వహించిన 21వ వార్షిక భద్రతా నాయకత్వ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశంలో కోటి మందికి పైగా ప్రైవేటు భద్రతా సిబ్బంది 35 వేలకుపైగా సంస్థల్లో

మిగతాది 2లో

జేఈఈ మెయిన్-

-2027 దరఖాస్తుపై ఎన్‌టీఏ కీలక సూచనలు

● ఆధార్ స్థితి, జాతీయత ఆధారంగా కేటగిరీ ఎంపికపై సూచనలు ● భారత పౌరులు, ఆధార్ కార్డు కలిగిన ఎన్నారైలు 'ఇండియన్ నేషనల్స్' కేటగిరీ ● విదేశీ పౌరులు, ఓసీఐ కార్డుదారులు 'ఫారిన్ నేషనల్స్' విభాగం కిందకు ● పాస్‌పోర్టు ఉండి, ఆధార్ కార్డు లేని ఎన్నారైలు 'ఎన్నారైస్ హేవింగ్ నో ఆధార్' కేటగిరీ ● జేఈఈ మెయిన్-2027 తొలి విడత పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు నవంబర్ 22 చివరి తేదీ



జేఈఈ మెయిన్-2027 దరఖాస్తు ప్రక్రియలో ఆధార్ స్థితి, జాతీయత ఆధారంగా ఏ కేటగిరీని

పెట్టుబడులకు
తెలంగాణ అనుకూల రాష్ట్రం

● డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ● సుమారు 70 దేశాల నుంచి వెయ్యి మంది ప్రతినిధులకు ఆహ్వానం ● మౌలిక సదుపాయాలు, మానవ వనరులపై సదస్సులో చర్చలు ● చర్చలు, సంప్రదింపులతో మెరుగైన విధానాల రూపకల్పన



హైదరాబాద్, నవంబర్ 14: తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలు, మానవ వనరులు, అనువైన వాతావరణం నేపథ్యంలో రాష్ట్రం పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతమని ప్రపంచానికి చాటిచెప్పడమే లక్ష్యంగా ప్రభుత్వం భారత్ సమ్మిట్ నిర్వహిస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తెలిపారు.

హైదరాబాద్‌లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌కు సంబంధించి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, మహమ్మద్ అజారుద్దీన్, కేంద్ర మాజీ విదేశాంగ మంత్రి సల్మాన్ కుర్షీద్, పలువురు ఎంపీలతో కలిసి బోధి పెవిలియన్‌లో సీఎం మీడియా సమావేశంలో మాట్లాడారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026' నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూల పరిస్థితులను ప్రపంచానికి వివరించేందుకు భారత్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు సీఎం తెలిపారు.గతేడాది కూడా భారత్ సమ్మిట్ నిర్వహించామని, పెట్టుబడులను ఆకర్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ సదస్సుకు జాతీయ స్థాయిలోనే కాకుండా సుమారు 70 దేశాలకు చెందిన వివిధ రంగాల నిపుణులు, మంత్రులు, పర్యావరణవేత్తలు,

మిగతాది 2లో

ఏపీలో తొలి దశ గ్రామ పంచాయతీ

ఎన్నికలు..

నవంబర్ 15 నుంచి 17 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ

నవంబర్ 26న పోలింగ్, అదే రోజు మధ్యాహ్నం నుంచి ఓట్ల లెక్కింపు

షెడ్యూల్ విడుదలతో గ్రామాల్లో వేడెక్కిన రాజకీయ వాతావరణం



ఏపీలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. రాష్ట్రంలో తొలి విడత ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రకటనతో పల్లెల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయాలనుకునే అభ్యర్థులు నామినేషన్ల దాఖలుకు సిద్ధమవుతున్నారు.

మిగతాది 2లో

ఫీజు బకాయిల
పై చంద్రబాబుపై షర్మిల ఫైర్

● రాష్ట్రంలో ఫీజు బకాయిలు రూ.6,400 కోట్లు దాటాయన్న షర్మిల ● అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో క్లియర్ చేస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్న ● ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్



ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఈ పథకం నిర్వీర్యమైపోయిందని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. వైఎస్సార్ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్

మిగతాది 2లో

స్పేస్ రంగానికి ఏపీని కేరాఫ్ అడ్రస్‌గా

మార్చడమే లక్ష్యం

● రాకెట్ విడిభాగాల తయారీ సంస్థలకు భారీ ప్రోత్సాహం ● ఏపీ పనితీరులోని వేగమే మన అతిపెద్ద బలం అని వెల్లడి ● దేశంలోనే ప్రత్యేకంగా డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ పాలన ● పరిశోధనలు మరియు అంతరిక్ష ప్రయోగాల వ్యయం తగ్గింపుపై దృష్టి



హైదరాబాద్ నుంచే 40 శాతం ఆదాయం

వస్తోంది..

ఇది తీవ్రమైన అసమతుల్యత: మహేశ్ కుమార్ గౌడ్

- హైదరాబాద్ వేదికగా ప్రారంభమైన భారత్ సమ్మిట్ 2026
- అభివృద్ధి కేంద్రీకృతం కావడం తీవ్ర అసమతుల్యతకు నిదర్శనమన్న మహేశ్ కుమార్ గౌడ్
- ఆదిలాబాద్, ములుగు, నారాయణపేట వంటి జిల్లాల్లో పరిశ్రమలు నెలకొల్పాలని పిలుపు



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే సమాన అభివృద్ధి, ఉపాధి అవకాశాల కోసమని, కానీ ప్రస్తుతం రాష్ట్ర ఆదాయంలో సుమారు 40 శాతం కేవలం హైదరాబాద్ నగరం నుంచే వస్తుండటం తీవ్రమైన అసమతుల్యతకు నిదర్శనమని టీపీసీసీ

మిగతాది 2లో

పెట్టుబడులకు తెలంగాణ అనుకూల రాష్ట్రం

నిపుణులు, మంత్రులు, పర్యావరణవేత్తలు, పెట్టుబడిదారులు, పాత్రికేయులు సహా సుమారు



వెయ్యి మంది ప్రతినిధులను ఆహ్వానించినట్లు తెలిపారు.

చర్చలు, సంప్రదింపులతో మెరుగైన విధానాలు

రెండు రోజులపాటు వివిధ అంశాలపై సదస్సులు నిర్వహించి, తీర్మానాలు చేయడం ద్వారా తెలంగాణలో ప్రజాస్వామిక, పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని చాటిచెప్పాలనుకుంటున్నామని సీఎం పేర్కొన్నారు. వివిధ రంగాల నిపుణులు భారత్ సమ్మిట్ నుంచి తిరిగి వెళ్లే సమయానికి తెలంగాణకు ప్రచారకర్తలుగా మారుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యావరణం, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, మానవ వనరులు, వాతావరణం వంటి ప్రధాన అంశాలపై సదస్సులో చర్చలు జరుగుతాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని, సదస్సుల్లో అందరి అభిప్రాయాలను తెలుసుకుని అత్యుత్తమ విధానాలను అనుసరిస్తామని చెప్పారు.

గిగ్ కార్మికులకు దేశంలోనే అత్యుత్తమ విధానం

దేశంలో గిగ్ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని సీఎం అన్నారు. ముఖ్యంగా వేదిక ఆధారిత కార్మికులు, కొరియర్ సిబ్బంది, డ్రైవర్లు, గృహ కార్మికులు, ఇతర కార్మికులకు తగిన రక్షణ లేదని పేర్కొన్నారు. వారిని ఆదుకునే లక్ష్యంతో తెలంగాణ దేశంలోనే అత్యుత్తమ గిగ్ కార్మికుల విధానాన్ని తీసుకొచ్చిందని తెలిపారు.

గిగ్ కార్మికుల విధానాన్ని ఆవిష్కరించే కార్యక్రమానికి లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని ప్రభుత్వం ఆహ్వానించిందని చెప్పారు. రెండు రోజుల భారత్ సమ్మిట్‌లోనూ రాహుల్‌గాంధీ తన సందేశాన్ని వినిపిస్తారని తెలిపారు.

సమ్మిట్‌ను వ్యతిరేకించడం సమర్థనీయం కాదు

ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వం 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు సంబంధించి సన్నాహక కార్యక్రమం నిర్వహించి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను ఆహ్వానించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. గతంలో ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ ప్రతిపక్ష నేత అటల్ బిహారీ వాజ్‌పేయిని దేశ ప్రతినిధిగా విదేశాలకు పంపించిన సందర్భాన్ని ప్రస్తావించారు. భారత్ సమ్మిట్‌ను గుడ్డిగా వ్యతిరేకించడం సమర్థనీయం కాదని రేవంత్‌రెడ్డి అన్నారు. అర్థరహితమైన ఆరోపణలతో ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. భారత్ సమ్మిట్‌పై ఎవరికీ అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదన్నారు.

తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యం

సమ్మిట్‌పై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం పేర్కొన్నారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, తెలంగాణ ప్రత్యేకతలను ప్రపంచానికి పరిచయం చేయడం వంటి లక్ష్యాలతో భారత్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. సాంస్కృతికంగా, సాంకేతికంగా హైదరాబాద్ సాధించిన ప్రగతిని ప్రపంచానికి తెలియజేయడంతో పాటు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ సదస్సును నిర్వహిస్తున్నామని సీఎం వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ ప్రయత్నాలకు ఎవరూ అడ్డంకులు సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు.

జేఈఈ మెయిన్--2027

దరఖాస్తుపై ఎన్‌టీఏ కీలక సూచనలు

జాతీయత ఆధారంగా ఏ కేటగిరీని ఎంచుకోవాలో జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) స్పష్టత ఇచ్చింది. దేశీయ, విదేశీ అభ్యర్థులు దరఖాస్తు సమయంలో ఎలాంటి పొరపాట్లు చేయకుండా శుక్రవారం మార్గదర్శకాలు విడుదల చేసింది.

భారత పౌరులు, ఆధార్ కార్డు కలిగిన ఎన్నారైలు 'ఇండియన్ నేషనల్స్' కేటగిరీని ఎంచుకోవాలని ఎన్‌టీఏ సూచించింది. విదేశీ పౌరులు, ఓసీఐ కార్డుదారులు 'ఫారిన్ నేషనల్స్' విభాగాన్ని ఎంపిక చేసుకోవాలి. భారత పాస్‌పోర్టు ఉండి, ఆధార్ కార్డు లేని ఎన్నారైలు 'ఎన్నారైస్ హేవింగ్ నో ఆధార్' కేటగిరీని ఎంచుకోవాలని స్పష్టం చేసింది.

మరోవైపు, జేఈఈ మెయిన్-2027 తొలి విడత పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు నవంబర్ 22 చివరి తేదీ అని ఎన్‌టీఏ మరోసారి గుర్తుచేసింది. ఇప్పటివరకు 5.72 లక్షలకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయని, 4.07 లక్షల మందికి పైగా పరీక్ష రుసుము చెల్లింపు పూర్తి చేశారని వెల్లడించింది. అభ్యర్థులు దరఖాస్తు పూర్తి చేసి, ఫీజు చెల్లించి, కన్ఫర్మేషన్ పేజీని డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది.

గుర్తింపు వివరాల్లో తప్పులు తలెత్తకుండా అభ్యర్థులు తమ సొంత డిజిలాకర్, జనపరిచయ్ లేదా ఈ-ప్రమాణ్ (మేరీ పెహచాన్) ఖాతాల ద్వారానే లాగిన్ కావాలని తెలిపింది. దరఖాస్తు నింపే ముందు డిజిలాకర్‌లో రీ-కేవైసీ పూర్తి చేయడం ద్వారా తాజా వివరాలు పొందవచ్చని సూచించింది. దరఖాస్తులో అభ్యర్థి పేరు, పుట్టిన తేదీ పదో తరగతి సర్టిఫికెట్ లేదా మార్కుల జాబితాలో ఉన్న వివరాలతో సరిపోవాలి. తాజా సమాచారం కోసం ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్‌ను తరచూ పరిశీలించాలని కోరింది.

దరఖాస్తులో పొరపాట్లు చేసిన అభ్యర్థులకు ఎన్‌టీఏ వెసులుబాటు కల్పించింది. ఇప్పటికే అప్లికేషన్ నంబర్ పొందినా, పరీక్ష రుసుము చెల్లించినా, తొలి విడత కోసం మరో కొత్త దరఖాస్తు సమర్పించేందుకు అనుమతించింది. అయితే కొత్త దరఖాస్తుకు ఫీజు చెల్లించి, కన్ఫర్మేషన్ పేజీ రూపొందించిన చివరి దరఖాస్తునే చెల్లుబాటైనదిగా పరిగణిస్తారు.

కొత్త దరఖాస్తు సమర్పించినప్పటికీ ఫీజు చెల్లించకపోతే, కన్ఫర్మేషన్ పేజీ రూపొందించకపోతే.. అంతకుముందు ఫీజు చెల్లించి కన్ఫర్మేషన్ పేజీ పొందిన దరఖాస్తే చెల్లుబాటవుతుంది. ప్రతి కొత్త దరఖాస్తుకు కొత్త అప్లికేషన్ నంబర్ కేటాయిస్తారు. ఫొటో, సంతకం సహా అన్ని వివరాలు, పత్రాలను మరోసారి నమోదు చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

ఆపరేషన్ సిందూర్‌తో ప్రైవేటు భద్రతా సిబ్బంది ప్రాధాన్యం

వేలకుపైగా సంస్థల్లో పనిచేస్తున్నారని ద్వివేది తెలిపారు. సాధారణ ప్రజలకు భద్రత అంటే ముందుగా కనిపించేది సైన్యం, పోలీసుల కంటే అపార్ట్‌మెంట్ గేటు వద్ద, బ్యాంకు ప్రవేశ ద్వారం వద్ద, ఆసుపత్రుల వద్ద విధులు నిర్వహించే సిబ్బందేనని చెప్పారు. విద్యుత్ కేంద్రాలు, బొగ్గు గనులు, పరిశ్రమలు, డేటా సెంటర్లు, ఓడరేవుల వంటి కీలక రంగాల్లోనూ వీరు భద్రత కల్పిస్తున్నారని వివరించారు. దేశ భద్రత కేవలం నియంత్రణ రేఖ వద్దే నిర్ణయం కాదని, అర్ధరాత్రి విద్యుత్ కేంద్రం గేటు వద్ద కూడా అంతే కీలకమని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌లో డ్రోన్లను అడ్డుకోవడంలో ఏ ఒక్క ఆయుధమో, సంస్థో పనిచేయలేదని ద్వివేది గుర్తుచేశారు. ఒక సంస్థ సెన్సర్లు, మరో సంస్థ జామర్లు, ఇంకొక సంస్థ తుపాకులు సమన్వయంతో పనిచేయడం వల్లే రక్షణ సాధ్యమైందన్నారు. అంతర్గత భద్రతలోనూ ఇలాంటి సమన్వయం అవసరమని చెప్పారు. ప్రైవేటు భద్రతా సిబ్బంది స్థానిక పోలీస్ స్టేషన్ల అధికారులతో సంబంధాలు ఏర్పరచుకోవాలని, అగ్నిమాపక, పౌర రక్షణ విభాగాలతో కలిసి కసరత్తులు నిర్వహించాలని సూచించారు. గార్డులు అందించే సమాచారాన్ని కూడా అధికారులు తీవ్రంగా పరిగణించాలని అన్నారు.

ప్రస్తుతం సంఘర్షణలు భౌతిక ప్రపంచంతో పాటు డిజిటల్ రంగం, ప్రజల ఆలోచనా విధానాల్లోనూ జరుగుతున్నాయని ద్వివేది హెచ్చరించారు. వదంతులు, తీవ్రవాద భావజాలానికి లోనైన వ్యక్తులు, సంస్థల్లోని సమాచార భద్రతా లోపాలు కూడా ముప్పుగా మారవచ్చని పేర్కొన్నారు. శిక్షణ పొందిన, సమన్వయంతో పనిచేసే కోటి మంది భద్రతా సిబ్బంది దేశానికి వ్యూహాత్మక బలమని, గుర్తింపు, శిక్షణ లేకపోతే అదే బలహీనతగా మారుతుందని అన్నారు. అనుభవానికి గుర్తింపు.. నైపుణ్యాలకు ధ్రువీకరణ 15 ఏళ్ల అనుభవం ఉన్న భద్రతా సిబ్బందికి అగ్నిప్రమాదాలు, జనసమూహాల నియంత్రణ, దొంగతనాలు, వైద్య అత్యవసర పరిస్థితులను ఎదుర్కొన్న అనుభవం ఉన్నప్పటికీ, పత్రాల్లో నైపుణ్యం లేని వారిగా పేర్కొనడం అన్యాయమని ద్వివేది అన్నారు. మాజీ సైనికుల గత అనుభవానికి గుర్తింపు ఇవ్వడంతో పాటు, వారి సామర్థ్యాలకు అధికారిక ధ్రువీకరణ కల్పించడంపై సదస్సు దృష్టి పెట్టిందని వివరించారు.

గార్డింగ్ ఆఫీసర్ కార్యక్రమం ద్వారా భద్రతా సిబ్బందికి కొత్త హోదా కల్పించే ప్రయత్నాన్ని ఆయన ప్రస్తావించారు. దీనికి సెప్టెంబరులో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) లభించినట్లు తనకు తెలిసిందన్నారు. శిక్షణ, అంచనా, ధ్రువీకరణ కోసం రాష్ట్రీయ రక్షా యూనివర్సిటీతో క్యాప్సీ కుదుర్చుకున్న ఒప్పందాన్ని అభినందించారు. అయితే కొత్త హోదా కేవలం పేరుకే పరిమితం కాకుండా, ధ్రువీకరించిన నైపుణ్యం, స్పష్టమైన బాధ్యతలు, గార్డు స్థాయి నుంచి సూపర్‌వైజర్, మేనేజర్ స్థాయికి ఎదిగే అవకాశాలు ఉండాలని సూచించారు. ప్రైవేటు భద్రతా సంస్థల నియంత్రణ చట్టం (పీఎస్ఏఆర్ఏ) కింద లైసెన్సుల జారీ ప్రక్రియను మరింత సరళంగా, వేగంగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఏపీలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు..

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. తొలి విడత ఎన్నికల ప్రక్రియ నవంబర్ 15న నామినేషన్ల స్వీకరణతో ప్రారంభం కానుంది. అభ్యర్థులు నవంబర్ 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు తమ నామినేషన్ పత్రాలను సమర్పించవచ్చు. దాఖలైన నామినేషన్లను నవంబర్ 18న అధికారులు పరిశీలిస్తారు. తిరస్కరణకు గురైన నామినేషన్లపై అప్పీల్ చేసుకునేందుకు నవంబర్ 19, 20 తేదీల్లో అవకాశం కల్పించారు. నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 21ని తుది గడువుగా నిర్ణయించారు. అదే రోజు సాయంత్రం పోటీలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. తొలి విడత పోలింగ్‌ను నవంబర్ 26న నిర్వహిస్తారు. పోలింగ్ ముగిసిన వెంటనే, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు. ఏవైనా కారణాలతో పోలింగ్ రద్దయిన కేంద్రాల్లో నవంబర్ 27న రీపోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

హైదరాబాద్ నుంచే 40 శాతం ఆదాయం వస్తోంది..

(మొదటి పేజీ తరువాయి)

40 శాతం కేవలం హైదరాబాద్ నగరం నుంచే వస్తుండటం తీవ్రమైన అసమతుల్యతకు నిదర్శనమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఈరోజు ప్రారంభమైన 'భారత్ సమ్మిట్-2026' సదస్సులో భాగంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ - ఎకనామిక్ జస్టిస్' చర్చాగోష్ఠిలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే అభివృద్ధి కేవలం రాజధాని నగరానికే పరిమితం కాకుండా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆదిలాబాద్, ములుగు, నారాయణపేట వంటి వెనుకబడిన జిల్లాల్లోనూ పరిశ్రమలు భారీగా ఏర్పాటు కావాలని, అప్పుడే సమగ్ర ఆర్థిక న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ఆదాయ వనరులు రాష్ట్రమంతటా విస్తరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాంతాల వారీగా ఉన్న వ్యత్యాసాలను తొలగించి, సమతుల్య అభివృద్ధి సాధించడమే తెలంగాణ అసలైన లక్ష్యమని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు సాగే ఈ భారత్ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రగతి, ఆర్థిక న్యాయంపై పలువురు ప్రముఖులు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు.

ఫీజు బకాయిలపై చంద్రబాబుపై షర్మిల ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఈ పథకం నిర్వీర్యమైపోయిందని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. వైఎస్సార్ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పేదవాడి చదువుకు పండుగలా ఉండేదని గుర్తుచేశారు. నేడు చంద్రబాబు పాలనలో అదే పథకం వేల కోట్ల బకాయిలతో చదువంటేనే దండుగగా మారిపోయిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఈ పథకం బకాయిలు రూ.6,400 కోట్లు దాటిపోయాయని, అందులో గత మూడేళ్లలోనే రూ.6,000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయని ఆమె తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని షర్మిల దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అన్ని బకాయిలు క్లియర్ చేస్తామని, నేరుగా కాలేజీల ఖాతాల్లోకి నిధులు జమ చేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? అని ఆమె నిలదీశారు. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలు దక్కక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని భారీ ప్రచారాలు చేసుకుంటూ, మరోవైపు పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పెంచుకుంటూ పోవడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సీఐఐ సదస్సు విజయవంతం..

సిబ్బందికి సీఎం చంద్రబాబు అభినందనలు

(మొదటి పేజీ తరువాయి)



మురసు తుపానులు వచ్చిన క్లిష్ట సమయాల్లోనూ ఉద్యోగులు రాత్రింబవళ్లు శ్రమించారని గుర్తుచేశారు. ఆ వెంటనే సీఐఐ భాగస్వామ్య సదస్సును కూడా ఇంత సమర్థవంతంగా, భారీ స్థాయిలో నిర్వహించి తమ అంకితభావాన్ని చాటుకున్నారని తెలిపారు. దేశ, విదేశాల నుంచి విచ్చేసిన ప్రతినిధులను విశేషంగా ఆకట్టుకునేలా సదస్సు ప్రాంగణాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా అధికారులు ఒక సరికొత్త బెంచ్‌మార్క్ సృష్టించారని ఆయన పేర్కొన్నారు. సదస్సు జరిగినన్ని రోజులూ విశాఖ నగరాన్ని ఎంతో స్వచ్ఛంగా, అందంగా ఉంచడంలో కీలకపాత్ర పోషించిన పారిశుద్ధ్య కార్మికుల సేవలను సీఎం ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, వారికి తన అభినందనలు తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, కొండపల్లి శ్రీనివాస్, డోలా బాల వీరాంజనేయ స్వామి, పి.నారాయణ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సాయి ప్రసాద్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **ఉప రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు** సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ముగింపు వేడుకల్లో పాల్గొనేందుకు విశాఖపట్నం విచ్చేసిన భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. సదస్సు ముగిసిన అనంతరం ఆయన తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా విశాఖలోని ఐఎన్ఎస్ డేగా విమానాశ్రయం వద్ద గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ తదితరులు ఉప రాష్ట్రపతికి సాదరంగా వీడ్కోలు పలికారు.

స్పేస్ రంగానికి ఏపీని కేరాఫ్ అడ్రస్‌గా మార్చడమే లక్ష్యం

విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ సదస్సు వేదికగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను అంతరిక్ష రంగానికి సరికొత్త గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సదస్సులో రెండో రోజైన శుక్రవారం 'కక్ష్య నుంచి అవకాశాల దిశగా: భారతదేశ నూతన అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ' (ఖీతీశీఎ ూతీఎఱ్ శీ ూజూజూశీతీబఅఱ్ఎ: ×అఎఱుఖ'ం చీవఇ ూజూఖఎవ జుఎశీఅశీఎఎ) అనే అంశంపై ప్రత్యేక చర్చ జరిగింది. బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్ సీఈవో రోహన్ గణపతి మోడరేటర్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను, భవిష్యత్ ప్రణాళికలను పంచుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ప్రధానంగా ఉండే అంతరిక్ష రంగంలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర ఏమిటన్న ప్రశ్నకు మంత్రి సమగ్రంగా బదులిచ్చారు. పరిశ్రమల అభివృద్ధికి వర్టికల్, హారిజాంటల్ ఇంటిగ్రేషన్ వ్యూహాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. వర్టికల్ ఇంటిగ్రేషన్ ద్వారా స్కైరూట్ వంటి ప్రధాన స్పేస్ సంస్థలకు అవసరమైన విడిభాగాలను తయారు చేసే సరఫరాదారులను ఒకే చోటకు చేర్చుతామన్నారు. దీనివల్ల రాకెట్ వాహనాల తయారీ, అసెంబ్లింగ్, ప్రయోగాలు మరింత సులభతరం అవుతాయని చెప్పారు. ఇక హారిజాంటల్ ఇంటిగ్రేషన్‌లో భాగంగా విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య సమన్వయం పెంచుతున్నామని తెలిపారు. పాఠ్యాంశాల ఆధునీకరణ, సరికొత్త పరిశోధనలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ద్వారా టెస్టింగ్, సర్టిఫికేషన్ సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో ఇంధన రంగంలో ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దేశంలో స్పేస్ సిటీల అభివృద్ధికి అనువైన ఒక సమగ్ర జాతీయ విధానం రావాల్సిన అవసరం ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అంతరిక్ష పరిశ్రమలకు వెన్నుదన్నుగా నిలిచే ఎంఎస్ఎంఈలను గురించి ప్రోత్సహించాలన్నారు. ఇటీవల తాను కలిసిన ఒక చిన్న పరిశ్రమ రాకెట్‌కు అవసరమైన అత్యాధునిక షీల్డ్‌లను తయారు చేస్తోందని, ఇలాంటి సంస్థలన్నింటినీ ఒకే ఎకోసిస్టమ్‌లోకి తీసుకువచ్చినప్పుడే నిజమైన పారిశ్రామిక విప్లవం సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి వేగం గురించి ప్రస్తావిస్తూ.. దేశంలోని చాలా రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే, ఏపీలో మాత్రం 'డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్' నడుస్తోందని మంత్రి వ్యాఖ్యానించారు. కేంద్రంలో భాగస్వామ్యం ఉండటం వల్ల రాష్ట్ర ప్రయోజనాలతో పాటు జాతీయ విధానాల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నామని చెప్పారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకత 'స్పీడ్' అని, యువత భవిష్యత్తు కోసం ప్రతి పనినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడమే తమ బలం అని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా అంతరిక్ష రంగంలో వస్తున్న మార్పులను ప్రస్తావిస్తూ, చైనా మరియు పాశ్చాత్య దేశాల తరహాలో భారత్‌లోనూ ప్రయోగాల వ్యయాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉందని లోకేశ్ సూచించారు. ప్రైవేట్ భాగస్వామ్యం, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే ఇది సాధ్యమవుతుందన్నారు. స్పేస్ పాలసీ 4.0, తిరుపతిలో ప్రతిపాదిత స్పేస్ సిటీ ద్వారా రాబోయే రోజుల్లో ఏపీ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో అగ్రగామిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం రాయితీలతో కాకుండా నాయకత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, పెట్టుబడిదారుల కలయికతోనే బలమైన ఎకోసిస్టమ్ ఏర్పడుతుందని, ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడమే తమ బాధ్యతని మంత్రి తెలిపారు. ఈ చర్చా కార్యక్రమంలో ఇస్రో వ్యోమగామి ఎయిర్ కమోడోర్ ప్రశాంత్ బి. నాయర్,

నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని
మర్యాదపూర్వకంగా కలిసిన దూదేకుల దస్తగిరి



విభారె న్యూస్:- నవంబరు 13,నంద్యాల జిల్లా. నంద్యాల: ఈరోజు నంద్యాల మాజీ ఎమ్మెల్యే శ్రీ భూమా బ్రహ్మానందరెడ్డి గారిని దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ దూదేకుల దస్తగిరి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి గారితో ఆత్మీయంగా మాట్లాడి, మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

టీడీపీని వీడి వైఎస్ఆర్‌సీపీలో చేరిక



విభారె న్యూస్:-అనంతపురం జిల్లా, నవంబర్ 13: అనంతపురం రూరల్ పంచాయితీలో తెలుగుదేశం పార్టీకి షాక్ తగిలింది. టీడీపీ నాయకులు, మాజీ వార్డు మెంబర్లు ఆ పార్టీని వీడి వైఎస్ఆర్‌సీపీలో చేరారు. శుక్రవారం వైయస్సార్ సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో అనంతపురం రూరల్ పంచాయితీ మాజీ వార్డు మెంబర్లు గంగాధర్, షెక్షావాలి, నాయకుడు మంజునాథ్ లు వైసీపీ కండువా కప్పుకున్నారు. అనంత వెంకటరామిరెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించారు. సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి గారు మాట్లాడుతూ.. అందరూ కలిసికట్టుగా సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ బలపరుచనున్న సర్పంచ్, వార్డు అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేయర్ రమేష్ గౌడ్, అనంతపురం రూరల్ పంచాయితీ నాయకులు మహేష్, సుధాకర్ రెడ్డి, నగేష్, అశోక్, శీనా తదితరులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న 51వ వార్డు కౌన్సిలర్ తాటికొండ విజయ దంపతులు

నంద్యాల జిల్లా, నవంబర్ 13, విభారె న్యూస్:- నంద్యాల టౌన్ 51వ వార్డు నందమూరి నగర్ నందు గల ప్రాధమిక ఉర్దూ ఉన్నత పాఠశాల నందు బాలల దినోత్సవం 14వ తేదీ రెండవ శనివారం సెలవు దినం కావడం వలన ఒకరోజు ముందుగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమునకు వార్డు కౌన్సిలర్ తాటికొండ విజయ, తాటికొండ మహేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయ మాట్లాడుతూ కౌన్సిలర్ గా గెలుపొందిన తర్వాత మొట్టమొదటిసారిగా బాలల దినోత్సవం సందర్భంగా నందమూరి నగర్ లోని ప్రాథమిక ఉర్దూ ఉన్నత పాఠశాల నందు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున బాలల దినోత్సవం జరపడం ఆయనకు పిల్లలపై ఎక్కువ ప్రేమ అభిమానం మక్కువ వలన ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. అదేవిధంగా బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఆటల పోటీలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కౌన్సిలర్ విజయ దంపతుల చేతుల మీదుగా వారికి బహుమానాలు అందజేయడం జరిగిందని వారు అన్నారు. మొట్టమొదటిసారి ఉర్దూ ప్రాథమిక పాఠశాలకు విచ్చేసిన కౌన్సిలర్ విజయ దంపతులకు పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ జానీ భాష, ఖలీలుల్లా, శమీమ్ భేగం, రేష్మ ఖాతున్,మస్తాన్ వలి, శభాన,హనీఫ్, హలీమున్నీసా,అమీన అంజూమ్ తదితర పాఠశాల సిబ్బంది మరియు పాఠశాల కమిటీ చైర్మన్ అమీర్ భాష,మాజీ కమిటీ చైర్మన్ పర్వీన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలి
కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ గారికి వైయస్సార్సీపీ నేతల వినతిపత్రం

విభారె న్యూస్:- నవంబరు 13, నంద్యాల జిల్లా. నంద్యాల జిల్లాలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు, కక్ష సాధింపు చర్యలకు తావులేకుండా ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని వైయస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు పోలీసు యంత్రాంగాన్ని కోరారు. ఈ మేరకు కర్నూలులో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారు, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా గారు, గంగుల ప్రభాకర్ రెడ్డి గారు, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి గారు, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు

నంద్యాలలో వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను
ఆశీర్వదించిన ప్రముఖ న్యాయవాదులు



విభారె న్యూస్:- నవంబరు 13, నంద్యాల జిల్లా. నంద్యాల: నంద్యాలలోని యాతం జయచంద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నంద్యాల జిల్లా జడ్జి గారి కుమారుని వివాహ వేడుకల్లో ప్రముఖ సీనియర్ న్యాయవాది నందం బాబూరావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన కుమారుడు, హైకోర్టు న్యాయవాది భరత్ గారు, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

విద్యాసంస్థల సమీపంలో డంపింగ్
యార్డ్ ఏర్పాటు చేయడం దారుణం
వెంటనే డంపింగ్ యార్డ్‌ను తొలగించాలి -- సిపిఐ మండల కార్యదర్శి శివయ్య డిమాండ్

విభారె న్యూస్:- నవంబరు 13, నంద్యాల జిల్లా. కుటుంబాలు నివసించే ప్రాంతంలో, సుమారు 1,000 మంది విద్యార్థులు చదువుకుంటున్న విద్యాసంస్థల సమీపంలో చెత్తను డంప్ చేసే యార్డ్ ఏర్పాటు చేయడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన అన్నారు. ఒకవైపు గౌరవ మంత్రి వర్యులు బీసీ జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్లాస్టిక్ రహిత బనగానపల్లె నిర్మాణం కోసం కృషి చేస్తుంటే, మరోవైపు గ్రామపంచాయతీ ఈఓ విద్యాసంస్థల సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. విద్యార్థుల ఆరోగ్యం, స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణ గురించి అధికారులకు కనీస బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ఈ సమస్యపై మండల విద్యాశాఖ అధికారులు కూడా స్పందించకపోవడం చూస్తుంటే చెవిటివాని చెవిలో శంఖం ఊదిన చందంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ నుంచి వెలువడే దుర్వాసన, దోమలు, ఈగలు, అపరిశుభ్రత కారణంగా విద్యార్థులు, స్థానిక ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే ఈ ప్రాంతాన్ని పరిశీలించి, విద్యార్థులు మరియు స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యాసంస్థల సమీపంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను తొలగించి, ప్రత్యామ్నాయ స్థలంలో ఏర్పాటు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తోంది. ప్రజారోగ్యంతో చెలగాటమాడితే సిపిఐ చూస్తూ ఊరుకోదని, అవసరమైతే ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని సిపిఐ బనగానపల్లె మండల కార్యదర్శి శివయ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా లో ూxూఖీ జిల్లా అధ్యక్షులు ఎర్రిస్వామి కొత్తూరు మతీష్ పాల్గొన్నారు



స్వాతంత్ర్య సమరయోధుడు స్వతంత్ర
భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూజీ జయంతిని
పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ముందస్తు వేడుకలు ...

విభారె న్యూస్:- నవంబరు 13, నంద్యాల జిల్లా (ఆళ్లగడ్డ) రెండవ శనివారం సెలవు దినం కాబట్టి ముందస్తు బాలల దినోత్సవం వేడుకలను ఆళ్లగడ్డ టౌన్ లోని ఏ వి ఆర్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు ఎస్ అశోక్ బాబు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంతి అధ్యాపకులు సమాజ సేవకులు సి గంగన్న గారు విచ్చేసి చాచా నెహ్రూజీ చిత్రపటానికి పూలమాల అర్పించి ఘనమైన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబులేసు అంజలి పాల్గొన్నారు విద్యార్థుల యొక్క సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి క్రీడారంగమునకు మరియు వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు అమీర్ భాష, గంగన్న, అశోక్ బాబు మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూజీ గారి నేటి బాలలే రేపటి పౌరులు అన్న స్ఫూర్తి ఉపాధ్యాయులకు అందరికీ మార్గదర్శకం నెహ్రూ గారి స్వాతంత్ర్య పోరాటపటిమా దేశ ప్రధానిగా చేసిన సేవ మహోన్నతమైనవి నెహ్రూ గారు బాలలంటే చాలా మక్కువ ఇష్టం వారితో గడిపిన సమయాన్ని ఆనందంతో సంతృప్తితో చెందేవారు పిల్లలు దేశ సంపదని కొనియాడుతూ వారిలో ఉన్న సృజనాత్మకను ప్రోత్సహించి విలువలతో మంచి ప్రవర్తనతో దేశభక్తితో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది నవభారత నిర్మాతలగా నిర్మాణం చేయాలని దిశగా విద్యార్థులను తీర్చిదిద్దవలసిన బాధ్యత విద్యాసంస్థల మీద ఉపాధ్యాయుల మీద ఉందని తెలుపుతూ తెలుగు గారి ఆశయాలకు ఆదర్శాలకు అంకితం కావాలని చెప్పడం జరిగింది



సంజీవని ద్వారా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను
ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకురావాలి.

విభారె న్యూస్:- నంద్యాల జిల్లా, నవంబరు 13 . ప్రభుత్వ వైద్య సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరువ చేసేందుకు సంజీవని కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని స్థాయిల ప్రభుత్వ ఆసుపత్రులను ఒకే డిజిటల్ వేదికపైకి అనుసంధానించి, ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో సంజీవని ఆరోగ్య సేవల సమగ్ర అమలు, పురోగతి, క్షేత్రస్థాయి కార్యాచరణపై వైద్యాధికారులతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంజీవని కార్యక్రమం అమలులో ప్రతి వైద్యాధికారి పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

శిక్షణతో పాటు క్షేత్రస్థాయిలో సేవలకు ప్రాధాన్యత:-

సంజీవని కార్యక్రమం కింద నిర్వహించే శిక్షణా కార్యక్రమాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు, అవి ఆచరణాత్మకంగా ఉండేలా చూడాలన్నారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. కేవలం శిక్షణలు నిర్వహించడం, ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయడం, రికార్డులు నిర్వహించడంతోనే కార్యక్రమం పూర్తయినట్లు భావించరాదన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు వాస్తవంగా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశాన్ని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు ఒకే డిజిటల్ వేదికపైకి:-

సంజీవని కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (గ్రామం), పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (ఖ్రామం), సామాజిక ఆరోగ్య కేంద్రాలు (జనజం), ఏరియా ఆసుపత్రులు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (++ఎ)లను ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకురానున్నారు. దీనివల్ల రోగుల వివరాల నమోదు, వైద్య పరీక్షలు, వైద్యుల సంప్రదింపులు, చికిత్స, మందుల పంపిణీ, తదుపరి వైద్య పర్యవేక్షణ, అవసరమైన సందర్భాల్లో ఉన్నత స్థాయి ఆసుపత్రులకు రిఫరల్ సేవలు సమన్వయంతో కొనసాగుతాయని తెలిపారు. తద్వారా రోగులకు వివిధ స్థాయిల్లో నిరంతరాయంగా వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.

ఐదు ప్రధాన సూత్రాలు - 12 రకాల సమగ్ర ఆరోగ్య సేవలు:-

అనుసంధానం, నిరంతర వైద్య సేవలు, వ్యాధుల ముందస్తు గుర్తింపు, రోగి కేంద్రిత వైద్యం, ప్రజలకు చేరువలో ఆరోగ్య సేవలు అనే ఐదు ప్రధాన సూత్రాల ఆధారంగా సంజీవని కార్యక్రమం అమలవుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణులు, నవజాత శిశువులు, బాలల సంరక్షణతో పాటు అసంక్రమిత వ్యాధులు (చీజణ), సంక్రమిత వ్యాధుల నియంత్రణ, కంటి వైద్యం, దంత వైద్యం, వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, మానసిక ఆరోగ్య సేవలు, అత్యవసర వైద్య సేవలు తదితర మొత్తం 12 రకాల సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలను ప్రజలకు అందించనున్నట్లు తెలిపారు. వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, అవసరమైన చికిత్స అందించడంతో పాటు మెరుగైన వైద్య సేవల కోసం తగిన రిఫరల్ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు.

జిల్లాలో విస్తృత స్థాయిలో వైద్య సిబ్బంది భాగస్వామ్యం:-

నంద్యాల జిల్లావ్యాప్తంగా 75 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (గ్రామం), 19 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (ఖ్రామం), 11 సామాజిక ఆరోగ్య కేంద్రాలు (జనజం), 2 ఏరియా ఆసుపత్రులు, ఒక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (++ఎ) పరిధిలో సంజీవని సేవలను అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం అమలులో 131 మంది వైద్యులు, 172 మంది స్టాఫ్ నర్సులు, 344 మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు (జఎూం), 533 మంది ఏఎన్ఎంలు, 1,579 మంది ఆశా కార్యకర్తలు, 75 మంది మిడ్‌వైఫ్స్ భాగస్వాములు కానున్నారు. వీరందరి సమన్వయంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించినట్లు వివరించారు.

పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు:-

సంజీవని కార్యక్రమం అమలు, పురోగతి పర్యవేక్షణ, సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసి సంబంధిత అధికారులకు బాధ్యతలు కేటాయించినట్లు తెలిపారు. కమిటీ క్రమం తప్పకుండా కార్యక్రమ అమలును సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. సంజీవని ఆరోగ్య సేవలకు సంబంధించిన మరిన్ని వివరాలు, సమాచారం కోసం ప్రజలు ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్ 155337కు సంప్రదించవచ్చని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ ఇన్‌చార్జి డాక్టర్ శారదాబాయి, డీసీహెచ్ఎస్ డాక్టర్ లలిత, డీఈఓ జనార్దన్ రెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్, ఏపీఎంఎస్ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టాటా ఎండీ (ఖ్ఘి వీణ) ప్రతినిధులు, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అయ్యలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నంద్యాల జిల్లా, నవంబరు, 13 :, విభారె హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. అరుణ ఎంపిక చేసి పంపినందుకు నంద్యాల రెడ్ క్రాస్ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో జూనియర్ రెడ్ క్రాస్ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని





న్యూస్:- నంద్యాల మండల పరిధిలోని అయ్యలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కోశాధికారి డాక్టర్ అరుణ కుమారి ముఖ్య అతిథిగా కుమారి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ, సేవా భావం పెంపొందించేలా జిల్లాలోని ప్రతి పాఠశాలలోనూ జూనియర్ రెడ్ క్రాస్ బృందాలను ఏర్పాటు చేసి, వివిధ అవగాహన మరియు సేవా కార్యక్రమాలను రూపొందిస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలమ్మ మాట్లాడుతూ.. తమ పాఠశాల విద్యార్థులను శ్రీకాకుళంలో నిర్వహించిన జూనియర్ రెడ్ క్రాస్ శిక్షణ కార్యక్రమాలకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఆమె బహుమతులను అందజేశారు. అనంతరం అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడే ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) మరియు సీపీఆర్ (జ్రూ=) విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ అబ్దుల్లా, స్కూల్ కోఆర్డినేటర్ హుస్సేన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా కార్యాలయ భవనాన్ని ఆధునిక సౌకర్యాలతో పునరుద్ధరించి

ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

- పాత హాల్, గదులను సద్వినియోగంలోకి తీసుకువచ్చేలా ఆధునికీకరణ పనులు చేపట్టాలి
- భవన పునరుద్ధరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



విభారె న్యూస్:-నంద్యాల జిల్లా, నవంబరు 13: నంద్యాల పట్టణంలోని టౌన్ హాల్ సమీపంలో ఉన్న డిప్యూటీ ఈఓ కార్యాలయం, సమగ్ర శిక్షా సమావేశ మందిరం ఉన్న భవనాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం పరిశీలించారు. భవనాన్ని



పూర్తిస్థాయిలో ఆధునీకరించి, సమగ్ర శిక్షా కార్యాలయాన్ని మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిప్యూటీ డిఈఓ కార్యాలయ గదిని, అక్కడ ఏర్పాటు చేసిన కప్ బోర్డులను పరిశీలించి వాటి నిర్వహణ, ఆకర్షణీయమైన ఏర్పాట్లను అభినందించారు. అదేవిధంగా ప్రస్తుతం వినియోగంలో లేని పాత సమావేశ మందిరంతో పాటు మరో రెండు గదులను కూడా పునరుద్ధరించి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. భవనంపై ఉన్న పాత రూఫ్‌ను తొలగించి నూతన రేకులు ఏర్పాటు చేయడంతో పాటు, పైకప్పుకు ఫాల్స్ సీలింగ్ ఏర్పాటు చేసేలా చేపడుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. పునరుద్ధరణ పనులు నాణ్యతా ప్రమాణాలతో, ప్రణాళికాబద్ధంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు, సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ భవనాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో తీర్చిదిద్దాలని కలెక్టర్ పేర్కొన్నారు. సర్వ శిక్ష అభియాన్ ఏపీసీ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డీఈఓ, సంబంధిత సిబ్బంది కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

ఏ.ఏం.ఏ.టి ఒలింపియాడ్‌లో శాంతినికేతన్ విద్యార్థుల ప్రభంజనం

విభారె న్యూస్:-నవంబరు 13, నంద్యాల జిల్లా.



ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్‌లో రాష్ట్రస్థాయిలో రెండు ర్యాంకులతో సత్తా చాటిన విద్యార్థులు శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఏ.ఎం.ఏ.టి ఒలింపియాడ్ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి రెండు రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించారు. 9వ తరగతి విద్యార్థి జి.సి.సంతోష్ రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంక్ 7వ తరగతి విద్యార్థిని పి .వైష్ణవి రాష్ట్రస్థాయిలో తృతీయ ర్యాంక్ సాధించి పాఠశాల గౌరవాన్ని మరింత పెంచారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి, వారి ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు మెమెంటోలు మరియు మెడల్స్ అందజేసి ఘనంగా సత్కరించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఐఐటీ ప్రోగ్రాం బృందం మరియు ఉపాధ్యాయులను కూడా చైర్మన్ సుధాకర్ అభినందించారు.

ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ, "మా విద్యార్థులు ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్‌లో రాష్ట్రస్థాయిలో రెండు ర్యాంకులు సాధించడం ఎంతో ఆనందంగా ఉంది. విద్యార్థుల మేధో సామర్థ్యానికి, నిరంతర సాధనకు, ఉపాధ్యాయుల కృషికి ఇది నిదర్శనం. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలు సాధించేలా వారికి నిరంతరం ప్రోత్సాహం మరియు మార్గదర్శకత్వం అందిస్తాము" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొని రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

నిర్దేశిత గడువులోగా 100 శాతం సోలార్ రూఫ్‌టాప్ బిగింపు పూర్తి చేయాలి

విభారె న్యూస్:-నంద్యాల జిల్లా, నవంబరు, 13 . ప్రధానమంత్రి సూర్య ఘర్ – ముఫ్త్ బిజిలీ యోజన' పథకానికి సంబంధించి సోలార్ రూఫ్ టాప్ త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 'ప్రధానమంత్రి సూర్య ఘర్ – ముఫ్త్ బిజిలీ యోజన' పథకం పై విద్యుత్ శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు మరియు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ఉచిత మరియు స్వచ్ఛమైన సౌర విద్యుత్ అందించే ఈ పథకాన్ని జిల్లాలో వంద శాతం విజయవంతం చేసేందుకు అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ (గజ/గూ) వినియోగదారులకు ఉద్దేశించిన



'యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్ (ఖూూ)' మోడల్ మరియు ఇతర వినియోగదారులకు ఉద్దేశించిన 'క్యాపెక్స్ (జూూాజుశ)' మోడల్ కింద జరుగుతున్న సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను మరింత వేగవంతం చేయాలని, రోజువారీ సోలార్ ప్యానెళ్ల బిగింపుల సంఖ్యను గణనీయంగా పెంచాలని కాంట్రాక్టర్లు మరియు క్షేత్రస్థాయి అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు రిజిస్టర్ అయిన మరియు పెండింగ్‌లో ఉన్న అన్ని పి.ఎం.సూర్య ఘర్ దరఖాస్తులకు నిర్దేశిత గడువులోగా (డిసెంబర్, 2026 నెలాఖరు నాటికి) వంద శాతం సోలార్ ప్లాంట్ల బిగింపు పూర్తి చేయాలన్నారు. పి.ఎం. సూర్య ఘర్ లో పురోగతి సాధించడానికి గాను మండల స్థాయి డిఇఇలు, డివిజన్ స్థాయి ఇఇలు కాంట్రాక్టర్లతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, ఎక్కడా సాంకేతిక సమస్యలు లేదా మెటీరియల్ కొరత తలెత్తకుండా చూసి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.

నర్సాపురంలో భక్తిశ్రద్ధలతో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ముఖ్య అతిథిగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని

అనంతపురం నవంబర్:13 విభారె న్యూస్:-అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలం కే.



నర్సాపురం గ్రామంలో నిర్వహించిన శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నాయకులు వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం యుగయుగాలుగా యావత్ మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తోందని తెలిపారు. వాల్మీకి మహర్షి జీవితం, ఆశయాలు, ఆదర్శాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికలు

ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

విభారె న్యూస్:- నవంబరు 13, నంద్యాల జిల్లా. నంద్యాల: రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలను గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతూ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిలు, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న కొన్ని అవాంఛనీయ ఘటనలను దృష్టిలో ఉంచుకుని, రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని కోరినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతిభద్రతలను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా కర్నూలులో డీఐజీని, నంద్యాలలో జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రాలు సమర్పించినట్లు వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు శాఖ అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా స్థానిక రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

సర్పంచ్ ఎన్నికలపై నంద్యాల మండలం ,

గోస్పాడు మండలం టీడీపీ నేతలతో మంత్రి ఎన్ఎండి ఫరూక్ కీలక సమీక్ష



విభారె న్యూస్:-నంద్యాల జిల్లా, నవంబర్ 13: రానున్న సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో నంద్యాల మండల మరియు గోస్పాడు మండలం పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో నంద్యాల మంత్రిగారి క్యాంపు కార్యాలయం నందు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు , నంద్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ నాయకులతో మాట్లాడుతూ మండలంలోని గ్రామాల వారీగా పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఎన్నికల సన్నద్ధత మరియు అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలందరూ పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల ప్రక్రియలో విజయవంతంగా ముందుకు సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు తో పాటు మండలంలోని వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏకగ్రీవ పంచాయతీలకు భారీ ప్రోత్సాహకాలు

జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గణియా--

విభారె న్యూస్:- నంద్యాల, నవంబరు 13: 2026 సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో



సర్పంచ్‌తో పాటు అన్ని వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమైన పంచాయతీలకు జనాభా ప్రాతిపదికన రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ప్రోత్సాహకం అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు.

5,000 వరకు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.15 లక్షలు, 5,001 నుంచి 10,000 వరకు రూ.25 లక్షలు, 10,000కు పైగా జనాభా ఉన్న పంచాయతీలకు రూ.50 లక్షలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఉన్న ప్రోత్సాహక మొత్తాలను ప్రభుత్వం పెంచిందన్నారు. సర్పంచ్‌తో పాటు అన్ని వార్డు స్థానాలు అధికారికంగా ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించిన పంచాయతీలకే ఈ ప్రోత్సాహకం వర్తిస్తుందని తెలిపారు. ఈ నగదును గ్రామ అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకే వినియోగించాలని, నిబంధనల ప్రకారం దశలవారీగా నిధులు విడుదల చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPPTAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL-518001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR: AVULA VIJAYA BHASKARA REDDY. RNI No: APTEL/2019/77190